31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శనివారం 11 ఏప్రిల్ 2026 పేజీలు : 8

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో

## ఘనంగా విద్యార్థులకు "గ్రాడ్యుయేషన్ సెర్మని"



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 10 :** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే విషయాలపట్ల సమగ్రంగా అవగా హన కల్పించాలని విశ్లేష ణాత్మకంగా బోధించాల్సిన అవ సరం ఎంత గానో ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి భగత్ నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశా లలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థు లకు నిర్వహించినటువంటి "గ్రాడ్యుయే షన్ సెర్మని" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తదుపరి తరగతికి వెళ్లేటప్పుడు జరుపుకునే ఒక వేడుక అని వారు చెప్పారు. సర్టిఫికెట్ల ప్రధానం, నృత్య ప్రదర్శనను, తదితర సంస్కృతిక కార్యక్రమాలు -2లో

### మీతో కలిసి పని చేయమని..

# దేవుడే పంపించాడు





**-కేసీఆర్‌తో మాజీ మంత్రి జీవన్ రెడ్డి భావోద్వేగం**

**-ఎర్రవల్లిలో కేసీఆర్‌ను కలిసిన జీవన్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో ఎర్రవెల్లి నివాసంలో మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వక భేటీ అయ్యారు.. కెసిఆర్ నివాసానికి చేరుకున్న జీవన్ రెడ్డికి, పుష్పగుచ్ఛాలందించి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, కోరుట్ల ఎమ్మెల్యే డా. కె. సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె.విద్యాసాగర్ రావు, జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దంపతులు వసంత సురేశ్, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులున్నారు. నిరంతరం తన నియోజకవర్గం, జిల్లా ప్రజలు, రైతుల గురించి ఆలోచన చేసే రైతు నాయకుడు, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి. తెలంగాణ సాధకుడు రైతు బాంధవుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో కలయిక సందర్భంగా భావోద్వేగ వాతావరణం నెలకొంది. కేసీఆర్ ను కలిసిన సందర్భంగా జీవన్ రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు.. అన్నా. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్లకైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం -2లో

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**•రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 10 :** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రారంభించారు మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు ఆ దిశగా కోరుట్ల మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను -2లో

### రోడ్డు భద్రతకు

## 6 రోజుల ప్రత్యేక అవగాహన

**జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యం గా "అరైవ్.. అలైవ్" కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున గ్రామ స్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, యువత భాగస్వామ్యంతో గ్రామ సభల ద్వార రోడ్డు భద్రతపై చర్చలు, -2లో

### రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు

# సమగ్ర చర్యలు చేపట్టాలి

**•అవసరమైన చోట సైన్ బోర్డులు తక్షణమే ఏర్పాటు చేయాలి**

**•జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు వారం రోజుల పాటు అరైవ్ - అలైవ్ క్యాంపెయిన్ (సురక్షితంగా-సజీవంగా గమ్యాన్ని చేరాలి) అనే నినాదంతో రోజుకు ఒక తీరు రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కోరారు. బ్లాక్ స్పాట్ల గుర్తింపు, ట్రాఫిక్ సిగ్నల్స్ మరమ్మత్తులు, రంబుల్ స్ట్రిప్స్, సీసీ కెమెరాలు, అవగాహన -2లో

### రోడ్డు భద్రతకు

## 6 రోజుల ప్రత్యేక అవగాహన

**మొదటి పేజీ తరువాయి....** అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు, ప్రమాదాల నివారణకు తీసుకొ వాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరంగా తెలియజేయనున్నారు. రెండవ రోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నియమాల పాటనపై ప్రత్యేక ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అలాగే ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, అక్కడ అవసర మైన భద్రతా చర్యలు తీసుకునే దిశగా చర్యలు చేపడతారు. మూడవ రోజున చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని "రోడ్ సేఫ్టీ "డే"ను నిర్వహించి, విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం ప్రాణాలను రక్షించడంలో ఎంత ముఖ్యమో ప్రజలకు వివరంగా తెలియజేస్తారు. నాలుగవ రోజు సోషల్ మీడియా వేదికల ద్వారా ముఖ్యంగా యువతలో అవగాహన పెంపు కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి భద్రతా ప్రమాణాలు పాటించేలా ప్రోత్సహిస్తారు. ఐదవ రోజు రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే తీసుకునే చర్యలు ప్రాణాలను కాపాడడంలో కీలకమైన "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతపై ఫస్ట్ రెస్పాండర్స్కు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. కార్యక్రమం చివరి రోజున "జీరో ఎన్ఫోర్స్మెంట్ డే"గా నిర్వహించి, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారికి శిక్షల కంటే కౌన్సెలింగ్ ద్వారా అవగాహన కల్పించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడంపై దృష్టి సారించనున్నారు. ఈ "అరైవ్... అలైవ్" కార్యక్రమంలో ప్రజలందరూ, ముఖ్యంగా యువత చురుకుగా పాల్గొని రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

### మొక్కజొన్న

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి...** విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు రైతులు దళారులకు మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని సూచించారు.

# మీతో కలిసి పని చేయమని..

**మొదటి పేజీ తరువాయి....** సంతోషంగా వుంది అన్నా.." అంటూ తన మనసులోని మాటను భావోద్వేగంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యక్తం చేశారు. కాగాజీవన్ రెడ్డి ని అనునయిస్తూ, వారిని అప్యాయంగా దగ్గరికి తీసుకున్న కేసీఆర్ వారిని హృదయపూర్వకంగా ఆలింగనం చేసుకొని, శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. కాసేపు ఇష్టాగోష్టి తర్వాత జీవన్ రెడ్డి బృందాన్ని లంచ్ అతిధ్యానికి కేసీఆర్ ఆహ్వానించారు. రేవంత్ రెడ్డి పోవాలి.. కేసీఆర్ రావాలి. జగిత్యాల బహిరంగ సభకు కేసీఆర్ ను ఆహ్వానించా.. మాజీ మంత్రి జీవన్ రెడ్డి. రేవంత్ రెడ్డి పోవాలి.. కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, జగిత్యాలలో బహిరంగ సభ ఏర్పాటు చేసి ఆ సభకు కేసీఆర్ ను ముఖ్య అతిథులుగా రావాలని విజ్ఞప్తి చేశానని, వారు కూడా సానుకూలంగా స్పందించారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మాజీ సీఎం కేసీఆర్ తో సమావేశామైన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పదవుల కోసమే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాలంటే తాను ఆరోజే వెళ్ళేవాడినని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందుకు, ప్రజల పక్షాన పోరాడేందుకు నేను బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లేందుకు నిర్ణయించుకున్నానన్నారు. రేవంత్ రెడ్డి పోవాలి.. కేసీఆర్ రావాలి అనే నినాదం ప్రజల్లో మొదలైందని, తాను అధికార పార్టీలోకి వెళ్ళట్లేదని, రెండేళ్లలో 3 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు, ఇచ్చింది 17 వేల ఉద్యోగాలేనన్నారు. మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అని అన్నారు.. రెండో సంవత్సరం 1 లక్ష ఉద్యోగాలు అని అన్నారు, ఏమైందని, ఈ రెండేళ్లు అయినా ప్రజాహితం కోసం పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు టీపీసీసీ నడుస్తుందని, రేవంత్ రెడ్డి వల్ల అధిష్టానం కూడా ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోతుందన్నారు.

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో

## ఘనంగా విద్యార్థులకు "గ్రాడ్యుయేషన్ సెర్మని"

**మొదటి పేజీ తరువాయి....** నిర్వహించి వేడుకలకు వన్నెతెచ్చారు. పాఠశాల పట్ల ఆసక్తిని పెంచడానికి చదువును ఆనందంగా మార్చడానికి విద్యార్థులకు చిన్ననాటి నుండే సృజనాత్మకతతో పాటు విషయాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని మరియు విషయ పరిజ్ఞానం తెలుసుకోవడానికి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు.పాఠశాల పట్ల ఆసక్తిని పెంచడానికి, చదువును ఆనందంగా మార్చడానికి పిల్లల అభ్యాసాన్ని మరియు అభివృద్ధిని గుర్తించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి ప్రణాళికలను రూపొందించడం జరిగిందని మరియు ఆ ప్రణాళిక ద్వారా విద్యార్థులకు వివిధ విషయాల పట్ల సంపూర్ణమైనటువంటి అవగాహన వస్తుందని వారు చెప్పారు. ఈ విధంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆరంభం నాటి నుండి చాలా గొప్పగా ఈ వేడుకను నిర్వహించడం జరుగుతుందని మరియు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నామని వారు చెప్పారు. ఆరంభం నడి నుండి వస్తున్నటువంటి సాంప్రదాయం మరింత ఉత్సాహంగా కొనసాగించడం గొప్ప అనుభూతిని ఇస్తున్నదని వారు అభిప్రాయపడ్డారు ప్రత్యేకంగా గొప్ప అనుభూతిని సృష్టిస్తున్నామని వారు చెప్పారు. విద్యార్థులకు పై తరగతి కి వెళ్ళేటప్పుడు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని మరియు ఆసక్తిని రెట్టింపు చేసుకుంటారని వారు అభిప్రాయపడ్డారు.వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు మరియు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు...

**మొదటి పేజీ తరువాయి....** కార్యక్రమాలకు ప్రాధాన్యం, జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, డిఆర్ఎస్సీ చైర్మన్ బి. సత్యప్రసాద్ ఆదె శించారు. శుక్రవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరును చైర్మన్ సమీక్షించి, సిగ్నల్స్ మరమ్మత్తులకు సంబంధిత ఏజెన్సీకి నోటీసులు జారీ చేసినట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు, మంచినీళ్ల బావి సమీపంలో లైట్లు మార్పు, పోల్ మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్కు ఆదేశించారు. బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాల లభ్యతపై సమీక్షించి, పార్కింగ్ ప్రాంతంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ను ఆదేశించారు. సమీప ఆసుపత్రులకు తగినంత అంబులెన్సులు అందుబాటులో ఉండేలా డీఎంహెచ్ ను సూచించారు. కొండగట్టు ప్రాంతంలో బీటీ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఆక్రమణలను తొలగించి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఎన్ హెచ్ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు కారణమవుతున్న ఎత్తైన బెర్మ్స్ తొలగించాలని ఆదేశించారు. జిల్లాలోని 8 బ్లాక్ స్పాట్ ప్రాంతాలపై ఆర్ అండ్ బి శాఖ సమీక్ష జరిపిందని, జగిత్యాల-పెద్దపల్లి రోడ్డులో రెండు ప్రాంతాల్లో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. రాయపట్నం-కోదాడ రోడ్డులో రూ.23 లక్షల అంచనాతో సాంకేతిక అనుమతులు పొందినట్లు పేర్కొన్నారు. చైతన్య పాఠశాల సమీపంలో రూ.21.50 లక్షల ప్యాకేజ్ పనులకు అనుమతి లభించిందని తెలిపారు. మెట్పల్లి రంగారావుపేట రోడ్డులో రూ.12 లక్షల అంచనాతో ప్రతిపాదనలు సమర్పించామని వెల్లడించారు. వెల్గటూర్ వంతెన పై విద్యుత్ స్తంభాల మార్పు అనంతరం రోడ్డు భద్రత పనులు చేపడతామని అధికారులు తెలిపారు. గొల్లపల్లి బైపాస్ రోడ్డులో భవాని బార్ సమీపంలో గుంతలు పూడ్చే పనులను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు పక్కన పెరిగిన పొదలు, చెట్టు కొమ్మలను తొలగించాలని ఇంజినీరింగ్, మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు దారితీసే కట్టింగ్ ప్రాంతాల్లో మొరం లేదా గ్రావెల్తో పూడ్చాలని ఆదేశించారు. ఎన్హెచ్-63, ఎస్ హెచ్-563 రహదారులపై బ్లాక్ స్పాట్లను సమీక్షించారు. ఎన్హె హెచ్-63పై 27 ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. ఎన్ హెచ్-563లో 15 ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అవసరమైన చోట సైన్ బోర్డులు తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగు చర్యలు తీసుకున్న ప్రదేశాలను డీఎస్పీ ఆధ్వర్యంలో బృందంగా సందర్శించి మాత్రమే వచ్చే సమావేశానికి రిపోర్ట్ తో రావాలని ఆదేశించారు. కోరుట్ల పట్టణంలో పాఠశాల జోన్లు, ముఖ్య కూడళ్ల వద్ద రంబుల్ స్ట్రిప్స్ అవసరమని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. మెట్పల్లిలో ఆరపేట వై-జంక్షన్, పాత బస్టాండ్ వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. పోలీసు శాఖ గుర్తించిన అదనపు ప్రమాద ప్రాంతాల్లో తక్షణ రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాలను తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో రోడ్డు భద్రత విషయంలో అన్నిరకాల చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ తమ శాఖల ద్వారా చర్యలు చేపట్టి నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. యాదృచ్ఛిక వాహన తనిఖీలు నిర్వహిస్తూ, అవసరమైన కేసులను ఆర్టీఓకు పంపిస్తూ లైసెన్సు రద్దు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. హెల్మెట్ ధారణపై కఠిన అమలు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యామపుర్ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**-కొలిచినవారికి కొంగు బంగారంగా నిలుస్తున్న వెంకటేశ్వరస్వామి**

**-నేటీ మొదలు మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు**

**-26వ వార్షికోత్సవ ఉత్సవ ఏర్పాటులో ఆలయ కమిటీ సభ్యులు**







**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (10) :** దాదాపు 26 సంవత్సరాల నాటి ఆలయాలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటిగా ప్రసిద్ధి చెందింది.ఆలయం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామివారి మూలవిరాట్ ముదుమిటర్ల పోడవుతో పాటు స్వామివారి కుడి భాగాన పద్మావతి,ఎడమవైపు గోదాదేవి అమ్మవారి రెండుమిటర్ల రాతి విగ్రహాలు కొలువుదీరి ఉన్నాయి. గర్భాలయం పైన పద్మవ్యూహంతో రాతితో చెక్కబడ్డాయి. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామపుర్ గ్రామానికి చెందిన ఆలయం శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రతి సవత్సరం వార్షికంగా మార్చి నెలలో దేవాలయకమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ గ్రామప్రజల సహాయ సహకారాలతో ఉత్సవాలు జరుగుతాయి.కొన్ని సంవత్సరాలుగా యజ్ఞార్చకులు చక్రపాణి మాదవ చార్యులు,ఆలయ అర్చకులు సామజీ నవిన్ చార్యులుచేతుల మిదుగా ఆలయంలోస్వామివారికి అభిషేకాలు, యజ్ఞము,ఆలయ బలిహరణం కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహ మండపం,యజ్ఞ మండపము,కళ్యాణ మండపము,తులసి కోట,శివపార్వతుల ప్రతిరూపమైన రావి,వేప,ఉసిరిచెట్లు భక్తుల పుజలు అందుకుంటున్నాయి. ఈ ఆలయానికి కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధి చెంది ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్ జిల్లాల నుండి బ్రహ్మోత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను ఆలయ కమిటీ,గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఉత్సవాలకు ఎర్పాట్లు పుర్తిచేసి భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి బ్రహోత్సవాలకు సిద్ధంగా చేశారు.

**బ్రహ్మోత్సవాల్లో భాగంగా రోజువారి కార్యక్రమాలు ఇలా ఉన్నాయి....**

11/04/ 2026 శనివారం రోజున ఉదయం ఎనిమిది గంటలకు ఆలయం లో గోదావరి జలాలతో అభిషేకాలు అనంతరం నిత్యవిధి ఆరాధనం,స్వస్తి వాచనం,దేవతామూర్తుల స్థాపనలు, అగ్ని ప్రతిష్ట,హోమము,ధ్వజారోహణం, గరుడపెల్లి,ఆలయ బలిహరణం అనతరం నిత్యవిది కార్యక్రమాలు : 12/04/2026 ఆదివారం రోజున ఉదయం ఎనిమిది గంటలకు ఆలయంలో గోదావరి జలాలతో అభిషేకాలు,స్వామి వారి ములవిరాట్ కు పులభిషెకం అనంతరం నిత్యవిధి



ఆరాధనం,స్వస్తివాచనం,దేవతామూర్తు ల స్థాపనలు,హోమము,నిత్యపూర్ణాహుతి కార్యక్రమం.గోద రంగనాయకుల ప్రతిష్టా మహోత్సవం.13/04/2026 సోమవారం ఉదయం ఎనిమిది గంటల కు గోదావరి జలాలు,పంచామృత అభిషేకాలు స్వామివారికీ నిర్వహించిన అనంతరం,నిత్యస్వస్తి వచనం,యజ్ఞము పూర్ణాహుతి కార్యక్రమం.అనంతరం వెంకటేశ్వరస్వామి అలివేలుమంగా పద్మావతి అమ్మవారికీ కళ్యాణ మండపంలో కళ్యాణ మహోత్సవం అనతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం.స్వామి వారి గ్రామ ప్రదక్షణ ఎదుర్కోలు మహోత్సవం,రాత్రికి స్వామి వారి గ్రామంలో ఊరేగింపు, అనంతరం అర్చకులకు పండితులకు సన్మాన మహోత్సవ కార్యక్రమం జరుగనుంది.

**గ్రామస్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు**

**కనుక నాగేష్ సర్పంచ్ యామపుర్**



శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మో త్సవాలు అనదిగా జరుగుతున్నయి. గ్రామస్తుల,భక్తుల సహకారంతో అభి వృద్ధి కమిటీ బ్రహ్మోత్సవాలు ముదు రోజుల పాటు నిర్వహిస్తున్నరు.భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పుజలు నిర్వహించి మెక్కులు చెల్లించుకుటారు.

**భక్తులకు కొంగు బంగారంగా వెంకటేశ్వర స్వామి**

**ఆలయ అర్చకుడు సామాజి నవిన్ చార్యులు**



దాదాపు 26 సవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి గోప్పచరిత్ర కలిగి ఉన్నట్లు పండితులు అంచవేశారు.ఈ ఆలయాని కి వచ్చి మొక్కులు చెల్లించుకున్నావారికి, అనుకున్న కోరికలు నెరవేర్చే స్వామి గా ప్రసిద్ధి చెందింది.దింతో భక్తుల తాకిడి ఉంటుంది.

# డివిజన్ కార్యాలయం ముందు వంట వార్పు





**-కొనసాగుతున్న అన్మన్, అర్టిజన్‌ల సమ్మె**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (10) :**

విద్యుత్ కార్మికుల ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా మూడవరోజు వంటావార్పు విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు,అన్యాన్ కార్మికులు ,స్పాట్ బిల్లర్ కార్మికులు ,బిల్లు కలెక్టర్ లు సంయుక్తంగా వారి సమస్యలను పరిష్కరించాలని ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జగిత్యాల జిల్లా మెట్‌పల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు వంటా వార్పుకార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్ అమలు చేయాలని విద్యార్హత ఆధారంగా కన్వర్షన్ చేయాలని అన్యానుడు కార్మికులను ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించి సంస్థ లో విలీనం చేసుకోవాలని స్టార్ట్ బిల్డర్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని 2026 పి ఆర్ సి ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు మా న్యాయ బద్ధమైన డిమాండ్ లు నేరవేర్చే వరకు ఈ సమ్మె ఇలాగే కొనసాగుతుందని రాబోయే రోజుల్లో మరింత ఉధృతం చేస్తామని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోటేష్ విష్ణు వర్ధన్,రాంబాబు,నాగార్జున, శ్రీకాంత్, రవి,దరణి,శరణ్య,రష్మిత, రాజేందర్, రాజశేఖర్,శ్రీనివాస్ ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

**-జగిత్యాల జిల్లా డిఆర్ డిఎ పిడీ రఘువరన్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (10) :** గ్రామ పంచాయతీ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని జగిత్యాల జిల్లా డిఆర్ డిఎ పిడీ రఘువరన్ అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నిక అయిన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు అందిస్తున్న ఐదు రోజుల ఓరియంటేషన్ ట్రైనింగ్ ముగింపు కార్యక్రమానికి శుక్రవారం డి ఆర్ డిఏపిడి రఘువరన్ హాజరై వార్డు సభ్యులను ఉద్దేశిస్తూ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో వార్డుసభ్యుల పాత్ర కీలకమని,ప్రతి ఒక్క సభ్యుడు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని,అవినీతి జరగకుండా అందరి ఆమోదంతో సమష్టి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, సీనియర్ సహాయకులు లక్ష్మణ్,మాస్టర్ ట్రైనర్ రాకేష్,రాజశేఖర్,రమేష్ 8గ్రామాలవార్డు సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

# మాజీ మావోయిస్టు నేత తిప్పిరి తిరుపతిని కలిసిన జువ్వాడి నర్సింగ్‌రావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 09 :** మావోయిస్టు పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీని గురువారం సాయంత్రం కోరుట్ల పట్టణంలోని ఆయన నివాసంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగ్ రావుతో పాటు కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహ్మద్ పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,ఏప్రిల్ 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలకేంద్రంలోప్రజాపాలన,ప్రగతి ప్రణాళికలోభాగంగా శుక్రవారం పోషణ పక్వాడ్ నిర్వహించారు. అమ్మమ్మ, నానమ్మలతో కతలు చెప్పించడం, పోషకా హారంయొక్కప్రాము ఖ్యత గురించి తెలియజేశారు.ఐసిడిఎస్ సూపర్ వైజర్, ఏఎన్ఎంల ఆధ్వర్యంలోపిల్లల తల్లి తండ్రులకు అమ్మమ్మ,తాతలు,గర్భిణీ, బాలింతలు పిల్లలకు అవగాహన కల్పించారు.వెల్గటూర్ 3వ కేంద్రంలో అంగన్వాడి టీచర్ జి.శంకరమ్మ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వప్న,ఏఎన్ఎం జయప్రద,అమ్మమ్మ,నానమ్మలు కండ్లేలక్ష్మీ,కునమండ్లశాంత, మూగల లక్ష్మీ,లకుమల్ల బుచ్చమ్మ, రంగు బాగ్యమ్మ, మంత్రి దేవమ్మ,తాత పుట్టపాక నరేందర్, గర్భిణీ మానుపాటి శిరీష, తల్లి రజిత తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

**-కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 10 :** కోరుట్ల పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ అధికారులు కఠినచర్యలు ప్రారంభించారు మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని రెస్టారెంట్లు హోటళ్లు టిఫిన్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వ్యాపారులు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పదార్థాలను స్వాధీనం చేసుకొని నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ. 12,000జరిమానా విధించారు. అలాగే నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను కూడా పరిశీలించారు వ్యాపారులకు బట్ట సంచుల వినియోగం పై అవగాహన కల్పించారు. ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరణ చేయని దుకాణదారులకు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాల్సిందేనని లేకపోతే భారీ జరిమానాలతో పాటు దుకాణాలను సీజ్ చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ట్రేడ్ లైసెన్స్ లేని వారు తక్షణమే పొందాలని సూచించారు అదేవిధంగా వ్యాపార కార్యకలాపాల ద్వారా ఉత్పత్తి అయ్యే చెత్తను తడి పొడి హానికరంగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలని తెలిపారు లేనిపక్షంలో SWM-2019 నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ హేమంత్ జవాన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ పర్యావరణ హితం




ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇంటి పైకప్పు మీద సోలార్ ఫలకలు బిగించుకొని పర్యావరణానికి అనుకూలమైన హరిత ఇంధన ఉత్పత్తి చేయాలని అందుకు ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని వినియోగించుకోవాలని, తద్వారా 1కిలోవాట్ కు 30 వేలు, 2కిలోవాట్లకు 60వేలు, 3కిలోవాట్లు అంతకు పైన 78వేల సబ్సిడీ పొందవచ్చని కరీంనగర్ ఉమ్మడి జిల్లా రెడ్కో మేనేజర్ డి.మనోహర్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని శరవేగంతో ముందుకు తీసుకొని వెళ్తున్నాయని, ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ఒక కోటి ఇండ్లపై సోలార్ ఫలకల బిగింపు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారని అన్నారు. పీఎం సూర్యఘర్ ప్రచార రథం ద్వారా మెటుపల్లి లో విద్యుత్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, వినియోగదారులకు సోలార్ ఎనర్జీ పై విస్తృత అవగాహన కల్పించారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు 2554 మంది లబ్ధిదారులు 8896 కిలోవాట్ల సోలార్ ఫలకలు బిగించుకున్నందుకు గాను రూ. 17.43కోట్ల సబ్సిడీ వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో మెటుపల్లి ఏడీఈ రవి, ఏఈలు అజయ్, స్రవంతి, లైన్ ఇన్స్పెక్టర్లు సురేష్, హరిప్రసాద్, రవీందర్, సిబ్బంది

# భూ రీ సర్వేకు రైతులు సహకరించి భూదార్ పొందాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ లత**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (10) :** భూ రీ సర్వే కు రైతులు సహకరించి భుదార్ పోందాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ లత అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే -రీ సర్వే అవగాహణ సదస్సు గ్రామ సభ ను నిర్వహించారు. ఈసందర్భంగా అధనపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చట్టం1923 గురించి,సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి వివరించారు. రెవెన్యూ డివిజనల్ అదికారి,మెట్‌పల్లి, శ్రీయుత సర్వే భూమి కొలతల పట్ల అవగాహన కల్పించారు. శిక్షణ పొందిన సర్వేర్లచే కొలతలు సర్వే చేయించనున్నట్లు అధనపు కలెక్టర్ పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్,



భు సర్వే జిల్లా అదికారి రాజ్ కుమార్, డిఐ దేవరావు,ఆర్ ఐ రమేష్, రేవంత్ రెడ్డి,సర్వేయర్ లు బర్గవి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా పనులు చేపట్టని వారిపై చర్యలు తప్పవు

**-జగిత్యాల జిల్లా డిఆర్డిఓ రఘువరన్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (10) :** లక్ష్యానికి అనుగుణంగా పనులు చేప్పట్టని వారిపె చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా డిఆర్డిఓ రఘువరన్ అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలో వేములకుర్తి ,బర్దిపుర్ గ్రామలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం డిఆర్డిఓ రఘువరన్ పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండలంలో జరుగుచున్న వివో భవనం,నర్సరీ పనులు పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శులు,క్షేత్ర సహాయకులచే సమావేశం నిర్వహించి ప్రతి గ్రామంలో 100మంది లేబర్ పనిచేయాలని దానికి అనుగుణంగా పనుల నిర్వహణ చేపట్టాలని,పనుల వద్ద వసతులు కల్పించాలని నర్సరీ పనులు పూర్తిస్థాయిలో వచ్చే సంవత్సరం మొక్కలు నాటుటకు సిద్ధం చేయాలని,అదేవిధంగా నూతన పను లు గుర్తించి సాక్ష్యం తీసుకొని కొత్త పనులు చేపట్టాలని,ఎవరైతే లక్ష్యానికి అనుగుణంగా చేరువ కాని వారిపై క్షేత్ర సహాయకులపై సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ,ఏపీఓ కొమురయ్య ,ఏపిఎం శంకర్ వివిధ గ్రామాల పంచాయతీల కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**చురకలు విలేకరి ఎండపల్లి ఏప్రిల్ 10 :** రెండవ శనివారం సందర్భంగా ఎండపల్లి మండలంలోని కొత్తపేట,ఎండపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మత్తుల పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ రాజారాంపల్లి సెక్షన్ అధికారులు తెలిపారు. మరమ్మత్తుల కారణంగా కొత్తపేట, అంబర్పేట, పడకల్లు గ్రామాల్లో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. అలాగే ఎండపల్లి గ్రామంలో మధ్యాహ్నం 1:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఈ తాత్కాలిక అంతరాయానికి సహకరించాలని విద్యుత్ శాఖ కోరింది.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 10 :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన పిట్ల సాయి(21) అనే యువకుడిపై గతంలో నమోదైన కేసు విషయంలో అతనిని గాలిస్తున్న క్రమంలో శుక్రవారం అతడు మత్తులో ఉన్నట్లు అనుమానం రాగా పోలీసులు నూతన సాంకేతిక విధానంతో యూరిన్ టెస్టు కిట్తో పరీక్ష జరిపించగా పిట్ల సాయి గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది. దీంతో పిట్ల సాయిపై కేసు నమోదు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా అతని ప్రవర్తనలో మార్పు కోసం కరీంనగర్లోని డి అడిక్షన్ సెంటర్కు తరలించినట్లు తెలిపారు. ఏవరైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలుపాలని, వారి ప్రవర్తనలో మార్పు కోసం వారిని డి అడిక్షన్ సెంటర్కు తరలించి వారి ప్రవర్తన మారే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన రూరల్ తహసీల్దార్



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఏప్రిల్ 10 :** జగిత్యాల రూరల్ మండల తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించిన షాదాబ్ హకీమ్ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు తహసీల్దార్ షాదాబ్ హకీమ్ మొక్కను అందించారు.

## కంబోడియాలో చిక్కుకున్న జగిత్యాల జిల్లా యువకుడు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** సోషల్ మీడియాలో విదేశీ ఉద్యోగ ప్రకటన చూసి ఆకర్షితుడై, నెలకు రూ. 70 వేలు సంపాదించి అప్పులు తీర్చవచ్చనే ఆశతో కంబోడియా దేశానికి వెళ్లిన ఒక యువకుడు అక్కడే చిక్కుకు పోయిన సంఘటన జరిగింది. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం చిన్న మెటుపల్లికి చెందిన దువ్వాక రాజేష్ కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం కోసం కంబోడియాకు వెళ్లి అక్కడ సైబర్ నేరస్తుల ముఠా చేతిలో బందీ అయ్యాడు. ఎలాగో,పాస్ పోర్ట్‌తో సహా బయటకు వెళ్లిన రాజేష్ తిండికి,వసతికి ఇబ్బంది పడుతున్నాడు. ఇండియాకు రావాలంటే రూ.ఒక లక్షా ఇరవై వేలు చెల్లించాలని కంబోడియా లోని ఇండియన్ ఎంబసీ సిబ్బంది స్పష్టం చేశారు. దువ్వాక రాజేష్ ను రక్షించి కంబోడియా నుంచి ఇండియాకు తెప్పించాలని కోరుతూ, అతని భార్య ప్రవళిక రాణి శుక్రవారం హైదరాబాద్ బేగం పేట ప్రజాభవన్ లో సీఎం ప్రవాసీ ప్రజావాణి లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పేరిట వి నతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డికి వినతిపత్రం ప్రతిని పంపించారు. ప్రవాసీ ప్రజావాణి వాలంటీర్ భార్గవి నద్దునూరి ఆమెకు మార్గదర్శనం చేశారు. అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ వారు ఈ విషయాన్ని ఏప్రిల్ 4న మదద్ పోర్టల్ లో నమోదు చేసి భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కంబోడియా లోని భారత రాయబార కార్యాలయం దృష్టికి తీసుకెళ్లారు.

# డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలి : ముజహిద్ హుస్సేన్

**చురకలు విలేఖరి,హుజురాబాద్, ఏప్రిల్, 10 :** సిర్సపల్లి గ్రామంలో నిర్మించా తలపెట్టిన డ్రంప్ యార్డు తక్షణమే రద్దు చేయాలని హుజురాబాద్ పట్టణంలో మక్కా మసీద్ ఆవరణంలో నిర్వహించిన ముస్లింల సమావేశంలో హుజరాబాద్ డివిజన్ మస్జిద్ ఈద్గా కబ్రిస్తాను మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ డిమాండ్ చేశారు డ్రంప్ యాడ్ ఏర్పాటు వల్ల వాయు కాలుష్యం జల కాలుష్యం పంటలు వేయడానికి వీలు లేకుండా భూమి కాలుష్యం విషపూరిత వాయువుల వల్ల ప్రమాదకరం వైరస్ల వ్యాపి వంటి సమస్యలు ఏర్పడి హుజురాబాద్ మండల పరిధిలో గల ప్రజల జీవనం ప్రమాదంలో పడుతుందని ఆందోళన



వ్యక్తం మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ చేశారు డ్రంప్ యార్డ్ వల్ల ప్రజలు త్రీవమైన వ్యాధులకు గురి అవుతారని కరోనా కంటే ప్రమాదకరమైన వైరస్ లు వ్యాపి చెందే అవకాశం ఉందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు పచ్చని హుజురాబాద్ ను నాశనం చేయొద్దని హుజురాబాద్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే డంప్ యార్డును రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు కరీంనగర్ ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఐటి ఇంట్రెస్ట్ మంత్రి డి శ్రీధర్ బాబు డి శ్రీధర్ బాబు బిసి మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వం హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి ప్రణవ్ బాబు హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ రెంటాల సుహాసిని లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు ముస్లిం నాయకులు మక్కా మసీద్ అధ్యక్షులు సయ్యద్ అజీమ్ మహమ్మద్ బాసుమియా సయ్యద్ అబ్దుల్లా సయ్యద్ హుదూస్ సయ్యద్ లతీఫ్ సయ్యద్ కుదుస్ సయ్యద్ సాజిత్ సయ్యద్ సలీం మహమ్మద్ ఇర్ఫాన్ ఖాజ మొయినో దిన్ మక్కా మసీద్ ఇమామ్ మహమ్మద్ సోహెల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహా విష్కరణ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 10 :** తిమ్మాపూర్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పక్కన మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ ఏర్పాట్లను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు.మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,భారత ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలను నెలకొల్పినప్పటికీ అనుమతులులేని కారణంగా ఆవిష్కరణ కు నోచుకోవడం లేదు.అయితే రాష్ట్ర బీసీ సంక్షేమం,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు సంబంధిత అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కలిసి గట్టి ప్రయత్నాలు చేయడంతో ఎట్టకేలకు విగ్రహాల ఆవిష్కరణలకు అనుమతులు లభించాయి.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విగ్రహాల ఆవిష్కరణలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం రోజుల్లో అన్ని హంగులతో పనులు పూర్తిచేసి ఘనంగా విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ నాయకులు మోరపల్లి రమణారెడ్డి,మామిడి అనిల్ కుమార్, పోలు రాము,రమేశ్,మాతంగి లక్ష్మణ్, సముద్రాల లక్ష్మణ్,ఒగ్గు దామోదర్



తదితరులు ఉన్నారు.

**ఎమ్మెల్యేను సన్మానించిన దళిత సంఘాల నేతలు**

తిమ్మాపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్,బాబు జగ్జీవన్ రామ్‌ల విగ్రహాల ఆవిష్కరణకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించడం లో కీలక భూమిక పోషించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గస్థాయి దళిత నాయకులు,అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# సీడ్ బౌల్‌ను.. గార్బేజ్ హబ్‌గా మారుస్తారా?

**-డంపింగ్ యార్డ్ వెనుక పెద్ద కుట్ర**
**-బీజేపీ కిసాన్ మోర్చా నేత పోల్సాని సుగుణాకర్ రావు**
**-జె ఏ సి దీక్షలకు సంఘీభావం ప్రకటించిన పోల్సాని**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఏప్రిల్ 10 :** హుజురాబాద్ మండలం సిర్సపల్లిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వెనుక కాంట్రాక్టర్ల, రాజకీయ నేతల పెద్ద కుట్ర దాగి ఉందని ప్రజలు ఇదే స్ఫూర్తితో పోరాటం కొనసాగించి డంపింగ్ యార్డ్ నిర్మాణం అడ్డుకోవాలని , సీడ్ బౌల్ గా ఉన్న హుజురాబాద్ ను గార్బేజ్‌హబ్‌గా చేస్తామంటే ఊరుకో బోమని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నేత పోల్సాని సుగుణాకర్ రావు అన్నారు. శుక్రవారం అయన స్థానిక పట్టణంలోని అంబేద్కర్ కూడలివద్ద గత 19 రోజులుగా జరుగుతున్న జె ఏ సి దీక్షల శిబిరాన్ని అయన సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. హుజురాబాద్లో మంచి వాతావరణం ఉందని అందుకే ఇక్కడ సీడ్ ప్లాంట్ ల ద్వారా విత్తనాలు దేశం నలుమూలలకు వెళ్తున్నాయని, మంచి జెర్మినేషన్ కు సంబంధించిన వాతావరణం పరిస్థితులు సహజ సిద్ధంగా ఉన్నాయని అన్నారు. అలాంటి మంచి వాతావరణాన్ని కలుషితం చేసే కుట్ర జరుగుతోందని ఇది హుజురాబాద్ నియోజకవర్గానికి మొత్తం సంబంధించిన సమస్య అని అయన అన్నారు. ప్రభుత్వం ఇక్కడ విద్యాసంస్థలు, ఐటి కంపెనీలు, సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు పెట్టాలని అన్నారు. వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంటులు విదేశాల్లో ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తున్నారని, కానీ ఇక్కడ మాత్రం వంద కిలోమీటర్ల నుండి చెత్తను తెచ్చి ఇక్కడ వేయడం దారుణమని అన్నారు. హైదరాబాద్ జవహర్ నగర్ వద్ద డంపింగ్ యార్డు నిర్మిస్తే.. ఎటూ పది కోలోమీటర్ల మేర కాలుష్యం వస్తోందని, అక్కడ ప్రజలు ముక్కులు మూసుకునే పరిస్థితి ఉందన్నారు. డంపింగ్ యార్డులో కాలుష్యం తీవ్రం అవుతుందని, నీళ్లు తాగే పరిస్థితి ఉండదని, పర్యావరణం దెబ్బతింటుందని అయన హెచ్చరించారు. ఇక్కడ డంపింగ్ యార్డ్ నిర్మించాలని అనుకోవడం ఇక్కడి నాయకుల చేతకాని తనం అని అయన విమర్శించారు. తాను ఈ ఉద్యమానికి అండగా ఉంటానని, న్యాయ సంబంధ సహకారం అందిస్తానని, హై కోర్టులో రిట్ పిటిషన్ వేస్తానని సుగుణాకర్ రావు వెల్లడించారు. ఇక్కడ ఎన్నో సామాజిక ఉద్యమాలు జరిగాయని, ఇక్కడ నిజాం వ్యతిరేక పోరాటం జరిగిందని, తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగిందని గుర్తు చేసారు. పోరాటంతో ప్రజలు డంపింగ్ యార్డ్ ను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జె ఏ సి నాయకులు, ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీజేపీ నేత రావుల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడిగా కనకం లక్ష్మీ రాజయ్య ఎన్నిక



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్, 10 :** కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలో జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా కనకం లక్ష్మిరాజయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, ఆదేశం మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావఘశంలో ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలువల మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డ నగేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగంటి వీరయ్య, పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయండి

**-మంథని డివిజన్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట రాజ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,ఏప్రిల్ 10 :** ఈ నెల 11న (రేపు) మహాత్మా జ్యోతి రావు పూలే 199 వ జయంతి వేడుకలను పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారిలో కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ క్రాస్ రోడ్డు వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం మంథని డివిజన్ అధ్యక్షులు తోట రాజ్ కుమార్ తెలిపారు.భారతీయ సంఘ సంస్కర్త, కుల వ్యతిరేఖ ఉద్యమకారుడు ఆయన 19వ శతాబ్దంలో సామాజిక సమానత్వం, విద్య,అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడినారు.ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ..జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహనీయుడు మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే జయంతి వేడుకలకు కమాన్ పూర్ మండలంలోని బడుగు బలహీన వర్గాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజల సౌకర్యార్థమే చలివేంద్రం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 10 :** పెద్దపల్లి బస్టాండ్ గేట్ ముందు ప్రయాణికుల సౌకర్యం మరియు ఆటో డ్రైవర్ సోదరుల గురించి ముఖ్యముగా ప్రజల సౌకర్యాల గురించి చలివేంద్రాన్ని ప్రారంభించిన పెద్దపల్లి సఫా బైతుల్ మాల్ ప్రతి సంవత్సరం బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ప్రారంభించి వేసవి కాలం మొత్తం ప్రజల సౌకర్యాల కొరకు రోజు చల్లటి నీరు అందిస్తారు పై చలివేంద్రాన్ని పెట్టుకొనుటకు సహకరించిన ఆర్టీసీ పెద్దపల్లి వారికి హృదయపూర్వకంగా ధన్యవాదములు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన అధ్యక్షులు మౌలానా ఇంతియాస్ ఖాన్ మరియు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ మసరత్ మరియు మౌలానా లాయకుల మరియు మస్తీ రషీద్ గారు మరియు ఆటో యూనియన్ నాయకులు తాహర్ ఖాన్ ఆటో యూనియన్ డ్రైవర్లు మరియు ముస్లిం పండితుడు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన జగిత్యాల రూరల్ తహసీల్దార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** జగిత్యాల రూరల్ మండల తహసీల్దార్ గా నియమితులైన షాదాబ్ హకీమ్ శుక్రవారం పట్టణంలోని రూరల్ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది తహసీల్దార్ షాదాబ్ హకీమ్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కష్టాల్లో ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగిస్తాం

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి స్పష్టీకరణ**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 10 :** రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికపరమైన ఇబ్బందులున్నప్పటికీ సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన తిమ్మాపూర్ మండలానికి చెందిన143 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కొనసాగు తున్నదని,ఆర్థికపరిస్థితిని కారణంగా చూపుతూ సంక్షేమ పథకాలను ఆపబోమని స్పష్టం చేశారు.ఎన్ని కష్టాలు ఎదురైనా ఆ పథకాలను కొనసాగిస్తూ ముందుకు వెళతామన్నారు.గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని,ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు 24విడుతల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామని,24వ విడుతలో 143 మందికి 40.94 లక్షల రూపాయలు మంజూరు కాగా, వాటిని ఇప్పుడు చెక్కుల రూపేణా పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్,మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి,మామిడి అనిల్ కుమార్, తమ్మన వేణి రమేశ్ యాదవ్, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి,బుధారపు శ్రీనివాస్,తమ్మనవేణి రాములు యాదవ్, ఎల్క రాజు,రెడ్డి రాజు,పోలు రాము, రమేశ్,గోదారి తిరుపతి,పొన్నాల సంపత్ ,కసిరెడ్డి ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

**కాల్వను పరామర్శించిన కవ్వంపల్లి**

నగర పాలక సంస్థ పరిధిలోని 7వ డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశంను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఇటీవల కాల్వ మల్లేశం సోదరుడు ఇంద్రసేన్ అనారోగ్యంతో మరణించగా శుక్రవారం అల్గునూరులోని ఆయన స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణానికి గల కారణాలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి.రమేశ్ యాదవ్, పార్టీ నాయకులు కంది లక్ష్మినారాయణ రెడ్డి, కంది పెద్ద అశోక్ రెడ్డి, కంది చిన్న అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**కాలభైరవుని ఎమ్మెల్యే ప్రత్యేక పూజ**

కాళ అష్టమిని పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలం అలుగునూరు లోని శ్రీ కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ శుక్రవారం ఈ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ పూజలో ఎమ్మెల్యేతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది అశోక్ రెడ్డి,ఆలయ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

# కుల సంఘ భవనాలకు నిధుల మంజూరుకు కృషి చేస్తా

**-మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వం లక్ష్యం**
**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 10 :** కుల సంఘ భవనాల నిర్మాణానికి నిధు మంజూరు కి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు లో 10లక్షలతో మహిళాసంఘం భవనానికి,రామాజీ పెట్,జగన్నాథ్ పూర్ గ్రామాల్లో 20 లక్షల చొప్పున గ్రామపంచాయతీ,10 లక్షల చొప్పున మహిళ సంఘాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి 10 లక్షల చొప్పున 3 మహిళా సంఘాల కు నేడు భూమిపూజ చేయటం శుభ పరిణామం అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం,త్రాగు నీరు సమస్యలపై అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలన్నారు.తెలంగాణ రాష్ట్రం లో విద్య అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు.ఉప్పుమడుగులో 4కోట్లతో చేపట్టిన కస్తూర్బా పాఠశాల నిర్మాణ పనులు జూన్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నూతన భవనంతో కళాశాలలో అదనంగా 100 విద్యార్థులకు సౌకర్యం అందుతుందన్నా రు.ప్రతిపక్షాల విమర్శలకు అభివృద్ధి పనులతో సమాధానం అందిస్తానని తెలిపారు.రాష్ట్రం లో అభివృద్ధి సంక్షేమ రెండు కళ్లు గా సాగుతున్నాయి.సన్న బియ్యం,200యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు అనేక పథకాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు.రైతు భరోసా,రుణమాఫీతో రైతులకు అండగా ప్రభుత్వం ఉందని గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పండగల జరుగుతున్నాయని తెలిపారు.గ్రామ ప్రజలకు ప్రజా పాలన అందించడానికి నూతన గ్రామ పంచాయతీ నిర్మాణం,జగన్నాద్ పూర్ బ్రిడ్జి నిర్మాణానికి డిల్లీలో కేంద్ర మంత్రి ని సైతం కలిసి సమస్యను తెలిపానని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తెలిపానన్నారు.చెక్ డ్యామ్ నిర్మాణంతో జగన్నాద్‌పూర్‌లో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం సజావుగా సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, డిఈ మిలింద్ సర్పంచ్ లు పరాచ శంకర్,రోజా,బెజ్జంకి మోహన్,ఉప సర్పంచ్ మల్లయ్య,సుధీర్ రెడ్డి, గంగాధర్,ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,మండల నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు ఏనుగు మల్లారెడ్డి సంధ్యారాణి సురేందర్ నాయక్ గన్నే రాజిరెడ్డి,శేఖర్ రెడ్డి, తంగేళ్ళ రమేష్,మొకీద్, కొండల్ రెడ్డి,మున్ను,తిరుపతి గౌడ్ ,ముత్తన్న, ఏఈ ప్రసాద్,వార్డు సభ్యులు, మండల గ్రామ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లిని కొట్టి ఇంట్లోంచి గెంటేసిన కర్కష కొడుకులు

**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 10 :**

జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రానికి చెందిన చుక్క రమ (66), అనే వృద్ధ తల్లిని తండ్రి కర్మకాండ జరిగిన మరుసటి రోజే కొడుకులు చుక్క విజయ్,చుక్క భరత్‌లు పోషించిక కొట్టి ఇంట్లోంచి గెంటి వేయగా చేయి విరిగిన పరిస్థితిలో జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్‌ను ఆశ్రయించి,ఆయన సాయంతో ఆర్డీవో కు ఫిర్యాదు చేసింది.అనంతరం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో ఆ వృద్ధ తల్లి విలేకరులతో మాట్లాడుతూ నా భర్త అంత్యక్రియల,కర్మ కాండ ఖర్చులు సైతం కొడుకులు పెట్టక పోగా,చంపుతామని బెదిరించి కొట్టుతూ నా భర్త కట్టిన ఇంట్లోంచి చేయి విరిగినా గెంటి వేశారని,నా స్వంత డబ్బులు రూ.3లక్షలతో పాటు 6తులాల బంగారు నగలు గుంజుకున్నారని రోదిస్తూ, వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరానని,హరి అశోక్ కుమార్ సాయంతో ఎస్పీకి సైతం ఫిర్యాదు చేస్తానని తెలిపింది.ఫిర్యాదు మేరకు వయో వృద్ధుల సంరక్షణ,పోషణ చట్టం సెక్షన్ 2(ఎ), సెక్షన్ 23కింద కొడుకుల



పై కేసు నమోదు అయినట్లు, తల్లి దండ్రులను నిరాధరణకు గురిచేసే వారికి 6నెలల జైలు శిక్ష విధించే అధికారం ఆర్డీవోకు ఉందని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు.కార్యక్రమంలో వృద్ధుల చట్టం అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి, తదితరులున్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తాం

**-ధర్మపురి ఎస్ఐ మహేష్**



**చురకలు విలేకరి,ధర్మపురి, ఏప్రిల్ 10 :** మైనర్లు వాహనాలతో రోడ్లపైకి వస్తే కేసులు నమోదు చేస్తామని ధర్మపురి ఎస్ఐ మహేష్ హెచ్చరించారు శుక్రవారం ధర్మపురి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద వాహన తనిఖీలు చేశారు.మైనర్ లు వాహనాల నడుపుతున్న 11 వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు.మైనర్ లు వాహనాలతో రోడ్డుపైకి వస్తే వస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్ లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, కానిస్టేబుల్ రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లధర్మారంలో సిసి రోడ్డు పనుల ప్రారంభం



**చురకలు విలేకరి, బీర్‌పూర్,ఏప్రిల్ 10 :** బీర్పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామంలో శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సహకారంతో సర్పంచ్ సల్ల వినోద లక్ష్మణ్ ఆధ్వర్యంలో రూ.10లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బత్తుల పద్మ రాజేష్,ఏఎంసి డైరెక్టర్ ఏనుగు జోగి రెడ్డి ఎంపిడివో బీమేష్,వార్డు సభ్యులు పర్వతం జ్యోతి రాజమౌళి,నల్ల సత్యం రెడ్డి,మాడిశెట్టి శ్రీనివాస్,నారపాక శేఖర్, సదాల లతా జగదీష్, భూపతి అనిత నర్సింగ్,గరిగంటి భీమక్క,మాజీ సర్పంచ్లు నల్ల మహిపాల్ రెడ్డి జూపల్లి మల్లేశం,మాజీ ఎంపిటిసి నారపాక రమా రమేష్, పంచాయతీ కార్యదర్శి ఆదిత్య రాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగిత్యాల మాజీ చైర్‌పర్సన్ జ్యోతి లక్ష్మణ్‌కు తమిళనాడు ఎన్నికల్లో కీలక బాధ్యతలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్‌కు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కీలక బాధ్యతలు అప్పగించారు. వెలచ్చేరి శాసనసభ నియోజక వర్గానికి ఎన్నికల సమన్వయకర్తగా ఆమెను అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ నియమించినట్లు ఏఐసీసీ వర్గాలు వెల్లడించాయి.ఈ బాధ్యతల్లో భాగంగా పార్టీ కార్యక్రమాల సమన్వయం, స్థానిక నాయకత్వంతో కలిసి పనిచేయడం, ప్రచార కార్యక్రమాల రూపకల్పన మరియు అమలు, అలాగే రైతులు మరియు గ్రామీణ ఓటర్లకు పార్టీ విధానాలను చేరవేయడం వంటి కీలక అంశాలను ఆమె నిర్వహించనున్నారు.అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ ఆలోచనలు, రైతు సమస్యలు మరియు పార్టీ అభ్యర్థి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆమె కీలక పాత్ర పోషించనున్నారు.ఈ నియామకం ఆమెకు ఉన్న అనుభవం మరియు పార్టీపై ఉన్న నమ్మకానికి గుర్తింపుగా పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆమె నాయకత్వంలో వెలచ్చేరి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మొక్కజొన్న రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

**-కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 10 :** రబీ సీజన్ లో రైతులు పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం డీసీ ఎంఎస్ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.శుక్రవారం ధర్మపురి వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రైతులు ధర్మపురి నియోజకవర్గంలో 25 శాతం అధికంగా మొక్కజొన్న సాగు చేశారని అన్నారు.ధర్మపురి నియోజక వర్గంలోని ధర్మపురి,వెల్గటూర్,బుగ్గారం, గొల్లపల్లి, పెగడపల్లి మరియు ఎండపల్లి మండలాల్లో సీజన్‌లో 4898 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని మంత్రి తెలిపారు.ఆరు మండలాల్లో సుమారుగా 1.46క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేసిన నేపథ్యంలో రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు.రైతులు పండించిన పంటను దళారులు క్వింటాలుకు రూ.1600మాత్రమే చెల్లించి కొనుగోలు చేస్తున్నారని మంత్రి వివరించారు.రైతులకు మద్దతు ధర అందించాలని ప్రజా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించి క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర పొందాలని మంత్రి కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతుల సమస్యలు పట్టించుకోలేదని మంత్రి అన్నారు.ధాన్యం కొనుగోలులో క్వింటాల్ కు నాలుగుకిలోల కోత విధించారని మంత్రి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా ఎలాంటి కోత లేకుండా రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సంగ నర్సింహులు,మార్కెట్ డైరెక్టర్‌లు వంకుడొతు గీతాంజలి,కాశెట్టి రాజేష్, అంజయ్య,ఎన్నం మధుకర్ రెడ్డి, కౌన్సిలర్‌లు ఓజ్జల లక్ష్మణ్,చిపిరిశెట్టి రాజేష్,వంకుడొతు విజయ్,కొమిరెల్లి పవన్,నాయకులు పాల్గొన్నారు.

# కుటుంబ విలువలు కాపాడుకోవాలి

**-జగిత్యాలలో మహిళా చైతన్య బైక్ ర్యాలీ**



**చురకలు విలేఖరి,జగిత్యాల, ఏప్రిల్, 10 :** భారతీయ సంస్కృతిని, కుటుంబ విలువలను కాపాడుకోవాలని హిందూ మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఉద్దేశించి పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జగిత్యాల పట్టణంలో మహిళలు బైక్ ర్యాలీ నిర్వహించారు.విద్యానగర్ రామాలయం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ధరూర్ క్యాంపులోని కోదండ రామాలయం వరకు సాగింది.అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్పదైన భారతీయ సంస్కృతిని కుటుంబ విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మహిళలు సంఘటితంగా ఉంటూ కుటుంబాలను హిందూ విలువల ఆధారంగా తీర్చిదిద్దుకోవాలన్నారు.తమ పిల్లలను విదేశీ సంస్కృతికి దూరంగా పెంచాలని, కట్టు, బొట్టు ఆచార వ్యవహారాలపై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, స్వదేశీ జీవన విధానాన్ని అవలంబించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ లెక్చరర్ జ్యోత్స్న,హిందూ మహిళా వేదిక,సేవికాసమితి బాధ్యులు కవోష్ణ,స్వప్న,స్రవంతి,సునీత,అశ్విని, భారతి,దీప,మధురిమ,సుజాత స్థానిక కౌన్సిలర్ అరవ లక్ష్మి, ప్రశాంతరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో సివిల్ ఇంజనీరింగ్ కీలక భూమిక

**-సివిల్ విద్యార్థులకు ప్రభుత్వ,కార్పొరేట్ ఉద్యోగాలు పొందే అవకాశం**

**-సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శంకర్**




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 10 :** దేశాభివృద్ధిలో మౌలిక సదుపాయాల కల్పన, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కీలక భూమిక పోషిస్తుందని ఇందులో సివిల్ ఇంజనీర్ల పాత్ర విశేషమైనదని హుజురాబాద్ మండలం సింగపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు.కిట్స్‌లో సివిల్ ఫైనల్ ఇయర్ పూర్తిచేసిన విద్యార్థులకు వీడ్కోలు సమావేశం శుక్రవారం జరిగింది.ఈ సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడారు.సివిల్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని, రహదారులు , భవనాల నిర్మాణంలో కీలకంగా పనిచేస్తారని తెలిపారు.సివిల్ విభాగం ఎప్పటికీ ఎవర్గ్రీన్‌గా ఉంటుందని.. భవిష్యత్తులో ఎప్పటికైనా సివిల్ అవసరం సమాజానికి ఉందని అన్నారు. దేశ అభివృద్ధిలో సివిల్ ఇంజనీర్ల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ఎక్కువ ఉపాధి అవకాశాలున్నాయన్నారు .కేవలం పరిపాలన,కార్యాలయ సంబంధ ఉద్యోగాలు కాకుండా క్షేత్రస్థాయిలోనూ పనిచేసే ఉద్యోగాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.పెద్ద ప్రాజెక్టులు, నీటిపారుదల ప్రాజెక్టుల వద్ద పని చేసేందుకు సిద్ధపడాలని, క్షేత్రస్థాయిలో అనుభవం ఉంటే వేతన ప్యాకేజీ కూడా పెరుగుతుందని అన్నారు.అలాగే ప్రభుత్వ రంగంలో నీటిపారుదల,శాఖ ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ తదితర నిర్మాణ సంబంధ విభాగాల్లోనూ విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విభాగం విభాగాధిపతి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ చివరి సంవత్సర విద్యార్థులకు ఇప్పటికే క్యాంపస్ ప్లేస్మెంట్స్ వచ్చాయన్నారు. విద్యార్థులు మొదట ఏదైనా ఒక చిన్న ఉద్యోగమైన చేసి ఆ తర్వాత మంచి ఉద్యోగాలకు ప్రయత్నాలు చేయాలన్నారు. డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ జి మల్లయ్య మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు సివిల్ ఇంజనీరింగ్ సంబంధించిన కంప్యూటర్ సాఫ్ట్వేర్ లో నేర్చుకోవాలన్నారు. సీనియర్ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రజ్ఞ, దివ్య, రాణి, నిశాంత్, ఆలియా, జగన్ , నవీన్, కిరణ్, మనోజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 10 :** కొడిమ్యాల మండలంలోని కోనాపూర్ గ్రామంలో శుక్రవారం ఎస్బీఐ హెల్త్ ఇన్సూరెన్స్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి జగిత్యాల ఆదిత్య న్యూరో హాస్పిటల్ కు చెందిన వైద్యులు, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మధు కిరణ్ 45 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోనాపూర్ గ్రామ సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ సంజీవ్, భారాస కొడిమ్యాల మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, నాయకులు కాసర్ల సత్యనారాయణ, రొక్కం రాజేందర్ రెడ్డి,పులి శ్రీనివాస్, తిరుపతి, అంజయ్య, శంకర్,విక్రమ్, సురేష్,మ హేష్, రాజయ్య, మల్లేషం, అనీల్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కో-ఆప్షన్‌కు నామినేషన్..?



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఏప్రిల్ 10 :** మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న నాలుగు కో-ఆప్షన్ పదవుల భర్తీలో భాగంగా,శుక్రవారం 11వవార్డుకు చెందిన యువ న్యాయవాది కొమిరెడ్డి శేషగిరి తన నామినేషన్ పత్రాన్ని సమర్పించారు.ప్రత్యేక మేధావి కోటా కింద ఆయన మున్సిపల్ మేనేజర్‌కు పత్రాలను అందజేశారు.యువకుడిగా,చదువుకున్న వ్యక్తిగా చట్టాలపై ఉన్న అవగాహనతో మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడతానని శేషగిరి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా కౌన్సిలర్లందరూ తనకు మద్దతు పలకాలని,అందరినీ కలుపుకుని పట్టణ ప్రగతికి కృషి చేస్తానని ఆయన అభ్యర్థించారు.ఈ కార్యక్రమం లో న్యాయవాది ఆకుల ప్రవీణ్,రైతు నాయకులు సుతారిభూమారెడ్డి పాల్గొన్నారు.

## కోఆప్షన్ పదవికి నామినేషన్ దాఖలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** జగిత్యాల మున్సిపల్ కో ఆప్షన్ సభ్యునిగా మైనార్టీ కోటాలో అవకాశం కల్పించాలని కోరుతూ శుక్రవారం మాజీ కౌన్సిలర్,సెంట్రల్ ముస్లిం కమిటి అధ్యక్షుడు ఎం.ఏ.బారీమున్సిపల్ కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు జగిత్యాల మున్సిపల్ కోఆప్షన్ సభ్యునిగా అవకాశం కల్పిస్తే జగిత్యాలలో ముస్లిం మైనార్టీలకు రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తనవంతుగా పోరాటం చేస్తానని,మైనార్టీలకు హామీఇచ్చిన విధం గా ఈద్గా కొరకు 10ఎకరాల స్థలం,దూదేకుల సంఘానికి 20 గుంటల స్థలాన్ని కేటాయించడానికి,ముస్లిం స్మశానవాటికల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సాయి ధరమ్ తేజ్



**చురకలు విలేకరి,మల్యాల, ఏప్రిల్ 10 :** కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని ప్రముఖ తెలుగు చలనచిత్ర నటుడు సాయిధరమ్ తేజ్ దర్శించుకున్నారు.శుక్రవారం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆలయానికి విచ్చేసిన సాయి ధరమ్ తేజ్ కు అర్చకులు వేదమంత్రోచ్చరణలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు సాయిధరమ్‌కు వేదోక్త ఆశీర్వచనం అందజేశారు.ఆలయ ఈఓఎస్ అంజనారెడ్డి శాలువా కప్పి సత్కరించి,లడ్డు ప్రసాదం అందించారు.

# లేఅవుట్ల అనుమతికి నిబంధనలు పాటించాల్సిందే



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 10 :** కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రభుత్వం నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి లే అవుట్లకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్ చిత్రా మిశ్రా..సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ, టౌన్ ప్లానింగ్, ల్యాండ్స్ అండ్ సర్వే, నీటిపారుదల శాఖ తదితర శాఖల అధికారులతో లేఅవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. దీనికి కలెక్టర్ .. లేఅవుట్ కమిటీ చైర్ పర్సన్ గా హాజరై మాట్లాడారు.జిల్లాలో లే అవుట్ అనుమతి కోసం వచ్చిన దరఖాస్తులను 21 రోజుల్లోగా పరిష్కరించాలన్నారు. సైట్ వైస్ విజిట్ చేస్తూ లేఅవుట్ స్థలంలో కనీస సౌకర్యాలు కల్పిస్తున్నారా..?లైటింగ్, అప్రోచ్ రోడ్డు, వాటర్ సప్లై తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని లేఅవుట్ కమిటీ సభ్యులకు సూచించారు.జీవో నెంబర్ 105పై దరఖాస్తుదారులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.దరఖాస్తు దారుల వివరాలను క్షేత్రస్థాయి లో కచ్చితంగా పరిశీలించాలన్నారు. అవసరమైతే సంయుక్త సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పలు లే అవుట్ల గురించి చర్చించారు.రెండు రకాల లేఅవుట్లు (డ్రాఫ్ట్ లేఅవుట్,ఫైనల్ లేఅవుట్) ఉంటాయని.. డ్రాఫ్ట్ లేఅవుట్ కు.. ఫైనల్ లే అవుట్ కు రెండేళ్ల వ్యవధి ఉంటుందని డ్రాఫ్ట్ లేఅవుట్‌లో పొందుపరిచిన (అప్రూవ్ చేసిన) సౌకర్యాలు..ఫైనల్ లే అవుట్‌లో కల్పించకుంటే డెవలపర్ (దరఖాస్తుదారు) పైచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పది ఎకరాల లే అవుట్ కు కలెక్టరే అనుమతులు మంజూరు చేస్తారని..అంతకు మించి పెరిగితే టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ హైదరాబాద్ వారు అనుమతులు జారీ చేస్తారని అధికారులు వివరించారు. అంతకుముందు లేఅవుట్ నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్,డీటీసీవో ఆంజనేయులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో

# భారీ జీతాల కుంభకోణం వెలుగులోకి

### -మరణించిన కానిస్టేబుళ్ల పేర్లతో రూ. 1.40 కోట్ల ప్రభుత్వ ధనం గోల్‌మాల్



**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 10 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన భారీ జీతాల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. పోలీస్ శాఖలో గతంలో మరణించిన ఉద్యోగుల వివరాలను అడ్డు పెట్టుకుని, నకిలీ అకౌంట్ల ద్వారా సుమారు ఒక కోటి నలబై లక్షల రూపాయల (రూ. 1,40,18,308/-) ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది. ఈ అక్రమాలకు సంబంధించి ఏసీపీ (టాస్క్ ఫోర్స్) వాసాల సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ 1-టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

**కుంభకోణం జరిగిందిలా**

కరీంనగర్ సిటీ పోలీస్ కమిషనరేట్ జూరా కార్యాలయంలోని పే సెక్షన్‌లో గతంలో పనిచేసిన నీలం రామ్మోహన్ హెడ్ కానిస్టేబుల్ , ప్రస్తుతం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఇతను తన విధుల్లో భాగంగా గతంలో మరణించిన ముగ్గురు పోలీస్ కానిస్టేబుళ్ల (సి.హెచ్. రవీందర్, కె. గంగస్వామి, కె. రవి) ఎంప్లాయీ ఐడీలను (Employee IDs) సేకరించాడు.వీరి పేర్లకు బదులుగా లావుడియా రవి, గంగరాజు చుక్కా, మరియు శంకర్ నామతాబాబ్ అనే ప్రయివేట్ ముగ్గురు వ్యక్తుల పేర్లతో కరీంనగర్‌లోని భగత్ నగర్ మరియు బొమ్మకల్ హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ బ్రాంచీలలో నకిలీఖాతాలను సృష్టించాడు.ఈ ఖాతాలకు తన సొంత ఈమెయిల్ ఐడీలు మరియు ఫోన్ నెంబర్లను లింక్ చేసి, జూన్ 2022 నుండి మార్చి 2026 వరకు ప్రతి నెలా నిబంధనలకు విరుద్ధంగా జీతాలు జమ అయ్యేలా పన్నాగం పన్నాడు.

**విచారణలో తేలిన కీలక అంశాలు:**

**అక్రమ లావాదేవీలు :** నకిలీ ఖాతాల్లో జమ అయిన డబ్బును రామ్మోహన్ ఏటీఎంల ద్వారా డ్రా చేయడమే కాకుండా,తన వ్యక్తిగత ఖాతాలకు IMPSద్వారా మళ్లించుకున్నాడు.

**లోన్ల మోసం :** ఈ నకిలీ జీతాల ఖాతాలపై లోన్లు కూడా పొంది, ప్రభుత్వ సొమ్ము నుండే ఈఎంఐలు (EMIs) చెల్లించబడేలా సెట్టింగ్ చేసుకున్నాడు.

**సహకరించిన వారు:** ఈ కుట్రలో నీలం రామ్మోహన్(52)తో పాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (AO) వై.వి. ముని రామయ్య(61) మరియు కరీంనగర్ కు చెందిన ప్రైవేట్ వ్యక్తులు ముగ్గురు లావుడియా రవి(42)(వాచ్ మన్),చుక్కా గంగరాజు (33) (ప్రయివేట్ డైలీ డ్రైవర్), మరియు శంకర్ నామతాబాబ్(46) (మటన్ షాప్ కీపర్) సహకరించినట్లు విచారణలో ప్రాథమి కంగా నిర్ధారణ అయ్యిందన్నారు. ఇటీవల జీతాల చెల్లింపుల్లో అనుమానా స్పద లావాదేవీలను గమనించిన పోలీసు కమిషనర్ గౌష్ ఆలం, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఏసీపీ టాస్క్ ఫోర్స్ వాసాల సతీష్ ను ఆదేశించారు. విచారణలో రికార్డులను తారుమారు చేసి, ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం చేకూర్చినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి.ప్రభుత్వ ధనాన్ని అక్రమంగా దారి మళ్లించి, నమ్మకద్రోహానికి పాల్పడిన నిందితులపై కఠిన చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ శాఖ స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో లోతైన దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని సీపీ తెలిపారు.

**ముఖ్య నిందితుల అరెస్ట్ మరియు రిమాండ్:**

ఈ భారీ కుంభకోణానికి సంబంధించి ప్రధాన సూత్రధారి అయిన హెడ్ కానిస్టేబుల్ నీలం రామ్మోహన్‌తో పాటు,అతనికి సహకరించిన రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (రూూ) వై.వి. ముని రామయ్య, మరియు నకిలీ ఖాతాల సృష్టిలో భాగస్వాములైన ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులు లావుడియా రవి(42)(వాచ్ మన్), చుక్కా గంగరాజు (33) (ప్రయివేట్ డైలీ డ్రైవర్), మరియు శంకర్ నామతాబాబ్(46) (మటన్ షాప్ కీపర్)లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ ఐదుగురు నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి, గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించనున్నామని తెలిపారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ వ్యవస్థను మోసం చేసే ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఈ కేసులో ఇంకా లోతైన దర్యాప్తు కొనసాగుతోందని పోలీస్ శాఖ స్పష్టం చేసింది.

**స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు:**

నీలం రాం మోహన్ నుండి బంగారు ఆభరణాలు మొత్తం బరువు - 341.1 గ్రాములు , (నగదు) రూ. 50,000-00,మునిరామయ్య నుండి ఒక మొబైల్ ఫోన్,మొబైల్ ఫోన్ మరియు ప్రభుత్వ సిమ్ కార్డు 18000 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.పోలీసు అధికారులు ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని, అక్రమాలకు పాల్పడి పట్టుబడితే వారిపై కఠినమైన క్రమశిక్షణ మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గారు హెచ్చరించారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చినా లేదా విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడినా శాఖాపరంగా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరూ పారదర్శకంగా,జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలనిఆదేశించారు.

# వద్దంటే కుదరదు..చట్టం వదలదు...



### -పండుటాకులకు పుట్టెడు కష్టాలు

**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఏప్రిల్ 10 :** కంచె చేను మేసినట్లు కడుపున పుట్టిన పిల్లల చేతుల్లోనే తల్లి దండ్రులు వేధింపులకు గురవుతున్నట్లు అధ్యయనాలు వెల్లడి స్తున్నాయి.తమ కష్టాలు సంతానానికి రాకూడదన్న ఉదేశ్యంతో ఏదో వృత్తి చేసుకుంటూ కంటికి రెప్పలా కాపాడుతూ చదువులు చెప్పించి ప్రయోజకులుగా తీర్చి దిద్దిన వృద్ధ తల్లి దండ్రులను వృద్దాప్యంలో పలువురు కొడుకులు పట్టించుకోవడం లేదు. మాయ మాటలతో మోసపుచ్చుతూ ఆస్తులను కాజేయాలని చూస్తున్నారు తప్ప జన్మకు కారణమయిన వారిని ఆదుకునే వారే కరువయ్యారు.చదువు లేని వారంటే అనుకోవచ్చు,ఉద్యోగులు సైతం ఇదే బాటలో పయనిస్తుండడముతో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ, జవాబు దారీ తనం, పర్యవేక్షణ చట్టం -2026 ను అసెంబ్లీ లో ఆ మోదించి అమలుకు తెచ్చింది. దీని ప్రకారం తల్లి దండ్రులను పోషించని ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల, పెన్షనర్ల, ప్రజా ప్రతినిధుల ఖాతా నుంచి ప్రతి నెల 15శాతం లేదా రూ. 10వేయిలు చొప్పున కోత విధిస్తారు. ఈ చట్టానికి ముందు 2007లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తల్లిదండ్రుల పోషణ,సంరక్షణ చట్టంలో ప్రతి ఒక్కరూ భాద్యతగా చూసుకోవాలని,లేకుంటే తల్లి దండ్రులను నిరాదరిస్తున్న పిల్లలకు 6మాసాల జైలు శిక్షతో పాటు జరిమానా సైతం ట్రిబ్యునల్ చైర్మన్ అయిన రెవిన్యూ డివిజన్ అధికారి విధిస్తారు.జగిత్యాల జిల్లాలో ప్రతి నెల జగిత్యాల, కోరుట్ల,మెట్‌పల్లి డివిజన్ల లో నెలకు కనీసం 20నుంచి 30వరకు వృద్ధుల నుంచి,సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా వ్యాప్తంగా అధ్యక్షులు హరిఅశోక్ కుమార్ ఆధ్వర్యంలో చేస్తున్న అవగాహన సదస్సులతో పలువురు వృద్ధులు అసోసియేషన్‌ను ఆశ్రయించగా వారి తరుపున ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి.జిల్లాలో జనవరి 2025 నుంచి 2026 మార్చి 31 వరకు జగిత్యాల డివిజన్‌లో 132 రాగా 96 పరిష్కారం కాగా 34 విచారణలో ఉన్నాయి.కోరుట్ల డివిజన్‌లో 120ఫిర్యాదులు రాగా 90పరిష్కారం,30విచారణలో,మెట్ పల్లి డివిజన్‌లో 86ఫిర్యాదులు రాగా 60 పరిష్కారం,26 విచారణలో ఉన్నట్లు వృద్ధుల కేసుల పరిష్కారం లో జగిత్యాల జిల్లా రాష్ట్రములో నెంబర్‌వన్ స్థానం లో నిలిచిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరిఅశోక్ కుమార్ తెలిపారు.

**విస్మరిస్తే శిక్షార్హులే..**

హరి అశోక్ కుమార్,జిల్లా అధ్యక్షులు,తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్,జగిత్యాల జిల్లా వయో వృద్ధులైన తల్లిదండ్రులను విస్మరించే పిల్లలు శిక్షార్హులే. నిరాధరణకు లోనయిన వృద్ధులకు న్యాయం జరిగేలా ఆర్డీవో లకు ఫిర్యాదు చేస్తున్నాము.కొత్తగాతెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిన చట్టంతో ఉద్యోగుల, పెన్షనర్ల, ప్రజాప్రతినిధుల తల్లి దండ్రులకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నాము.

## పోషణ్ పక్షోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**-అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 10 :** పోషణ్ పక్షోత్సవాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు.శుక్రవారం అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో పోషణ్ పక్షం కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అధికారులు అందరూ కలిసి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. చిన్నారులను ఫిజికల్ ఆక్టివిటీలో పార్టిసిపేట్ చేయించాలన్నారు. చిన్నారులకు హెల్త్ ఫుడ్ న్యూట్రిషన్ ఫుడ్ సమయానికి అందించాలన్నారు.వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలన్నారు. ఈనెల తొమ్మిది నుంచి ప్రారంభమైన పోషణ్ పక్షం కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి సరస్వతి డి ఐ ఓ సాజిదా సిడిపివోలు డిఆర్డిఏ మెప్మా విద్య హెల్త్ శాఖ అధికారులు పాల్గొన్నారు.